www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -113 మంగళవారం 22 జూలై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే..



కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం

- 25 నుంచి రేషన్‌కార్డులు
- ఆగస్టు 10 వరకు మండలాల వారీగా పంపిణీ
- జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పాల్గొనాలి
- మనకు రైతులే ముఖ్యం.. వారికంటే ఎవరూ ఎక్కువకాదు
- అన్నదాతలకు నష్టం జరిగే పని ఎవరు చేసినా ఉపేక్షించం
- ఎరువుల లభ్యతను ఎప్పటికప్పుడు రైతులకు తెలపాలి
- కలెక్టర్లు ఉదయం 7 గంటలకే ఫీల్డ్‌లో ఉండాలి
- ఏ రోజు ఏం చేశారనే వివరాలు నాకు పంపాలి
- వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాలి
- కలెక్టర్లకు అత్యవసర ఖర్చుల కింద వారి ఖాతాలో కోటి

హైదరాబాద్, **జూలై 21, ప్రజావినికిడి,**
రాష్ట్రంలో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 15 రోజుల పాటు మండలాల వారీగా రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలకు జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ప్రభుత్వానికి రైతులే ప్రాధాన్యమని, వారి కంటే ఎవరూ ఎక్కువ కాదని స్పష్టం చేశారు. అన్నదాతలకు కష్టం, నష్టం జరిగే పని ఎవరు చేసినా ఉపేక్షించేదని లేదని హెచ్చరించారు. పంటల సాగుకు తగ్గట్టుగా ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని, ఎరువుల లభ్యత వివరాలను ప్రజలకు తెలియజేసేలా ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. **మిగతాది 2లో...**



# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ

పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం

న్యూఢిల్లీ :**:జూలై 21, ప్రజావినికిడి,** భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్(74) రాజీనామా చేశారు. తన పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అనారోగ్య కారణాలతో, వైద్య సూచనల మేరకు రాజీనామా చేస్తున్నట్టు అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించారు. **మిగతాది 2లో...**

# దిగొచ్చిన ప్రభుత్వం

‘కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్’ జీవోను నిలుపుదల చేసిన ప్రభుత్వం

ఆదివాసీల ఆందోళనలు నివృత్తి చేసే వరకు జీవో అమలు నిలిపి ఉంచాలన్న ప్రభుత్వం



హైదరాబాద్, **:జూలై 21, ప్రజావినికిడి,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. ‘కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్’ ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. **మిగతాది 2లో...**

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల



అమరావతి, **జూలై 21, ప్రజావినికిడి,**
గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు,**మిగతాది 2లో...**

# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

- బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు
- విచారణకు హాజరు కావాలంటూ తేదీలు ఖరారు
- జులై 23న రావాలని రానా దగ్గుబాటికి పిలుపు



2లో.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

- గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్
- 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్
- 2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్



2లో.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- సాధ్యం కాదని తెలిసీ బీసీ ఓట్ల రాజకీయం
- రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



# సభాపర్వంలో సెగలు

పార్లమెంట్‌లో భగ్గుమన్న ప్రతిపక్షాల నిరసనలు..

ప్రతిపక్ష నేతగా మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు : రాహుల్

జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసనకు 200 మంది సంతకాలు



న్యూఢిల్లీ **:జూలై 21, ప్రజావినికిడి,**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలి రోజే వాడీ వేడీగా జరిగాయి. ఇటు అధికార పక్షం, అటు ప్రతిపక్షాలు ప్రతి నిధులు పరస్పరం నినాదానాలతో హెరెత్తించారు. ‘ఆపరేషన్ సిందూర్’, ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత వారించినా వాళ్లు నిరసనకు దిగడంతో లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. సోమవారం లోక్‌సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. భారత్, పాక్‌ల మధ్య యుద్ధాన్ని నేను ఆపాను అంటూ ట్రంప్ ప్రగల్భాలు పలకడంపై మోడీ సభా వేదికగా వివరించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు.**మిగతాది 2లో...**

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే
- మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు



# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

హైదరాబాద్,**జూలై 21, ప్రజావినికిడి,**
బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఈడీ పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలంటూ వారికి తేదీలను ఖరారు చేసింది.జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది.బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది.నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365 తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదంగా మారింది. వీరి ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు కొంతమంది ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా నిర్వాహకులు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

హైదరాబాద్, **:జూలై 21, ప్రజావినికిడి,**కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు.అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

# కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే..

ఎరువుల అంశంపై రైతులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబరుతో బోర్డులను బస్‌స్టాపలు, జనం తిరిగే ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. వానాకాలం సన్నద్ధత, వ్యవసాయం, నీటి పారుదల, సీజనల్ వ్యాధులు, విపత్తు నిర్వహణ, రేషన్‌కార్డుల పంపిణీ అంశాలపై సోమవారం సాయంత్రం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు ఉదయం 7 గంటలకే ఫీల్డ్‌కు వెళ్లాలన్నారు. ఏ రోజు ఏ కలెక్టర్ ఏం చేస్తున్నారనే విషయాలను తనకు తెలియజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి రామకృష్ణారావును ఆదేశించారు. వానాకాలంలో వరదలు, అంటువ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షంతో వచ్చే నీటిని ఒడిసిపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ వివరాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అవసరమైతే ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని, రాష్ట్ర స్థాయి అధికారులతో, వాతావరణ శాఖ అధికారులతో చర్చించాలని, కనీసం 3గంటల ముందుగా ప్రజలకు వాతావరణం, వర్షం వివరాలను తెలియజేయాలన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూసే అవకాశం ఉంటుందన్నారు.
రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇస్తుందని, ఇది నిరంతర ప్రక్రియ అని సీఎం రేవంత్ అన్నారు. 7లక్షల మందికి కొత్త కార్డులు ఇచ్చామని, ప్రస్తుతం రాష్ట్రంలో 96,95,299 కార్డులున్నాయని, దాదాపు 3.12 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో రేషన్‌కార్డుకు విలువ పెరిగిందన్నారు. రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు.. ఆయా జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక మండలంలో కావాలని సూచించారు. పూర్తి స్థాయిలో డిజిటల్ కార్డు ఇవ్వడానికి సమయం పడుతుందని, అందుకే ముద్రించిన కార్డులు ఇస్తున్నామని తెలిపారు. ఇక వర్షాలు, అంటువ్యాధులు, వ్యవసాయం, రేషన్‌కార్డులు, నీటిపారుదల విషయాల్లో ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కూడా ఆయా జిల్లాల సమీక్షల్లో ప్రణాళికలు తయారు చేసుకుని కలెక్టర్లకు సూచనలివ్వాలని సీఎం అన్నారు. జాయింట్ కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, లేదా జిల్లా స్థాయి అధికారులకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బాధ్యత అప్పగించాలన్నారు.
ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు వర్షాలతో వచ్చే వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. వారికి రవాణా సౌకర్యాలు లేకపోవడం, వైద్యం సరిగా అందకపోవడం వల్లనే సమస్యలు వస్తున్నాయన్నారు. అందుకే పీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో డాక్టర్లంతా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పశువుల విషయంలో పశు సంవర్ధక శాఖను అప్రమత్తం చేయాలన్నారు.
**కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే..**
జిల్లాల కలెక్టర్లు ఉదయం 7 గంటలకు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనని సమావేశంలో సీఎం సూచించారు. ఆస్పత్రులను విధిగా పర్యవేక్షించాలని, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. సీఎంవోలోని అధికారులకూ జిల్లాల బాధ్యతలు ఇస్తున్నామని, వీరు.. ఆయా కలెక్టర్లు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని అన్నారు. దీనిని సీఎస్ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆదివాసీలు, గిరిజనులు ఉండే అటవీ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో మందులు, డాక్టర్ల హాజరుపై దృష్టి సారించాలన్నారు. ఏదైనా అత్యవసరంగా ఖర్చు చేయాల్సి వస్తే.. కలెక్టర్లు తమ వద్ద ఉండే నిధులను వాడుకోవాలని, ఇంకా అవసరమైతే సీఎసకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ఖర్చు చేసేందుకు కలెక్టర్లకు పరిస్థితిని బట్టి.. రూ.కోటి వరకు వారి ఖాతాల్లో నగదు ఉండేలా చూడాలని సీఎసను ఆదేశించారు. చిన్న చిన్న అవసరాలకు కలెక్టర్లు నిధుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ వివరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తెలుసుకోవాలని, దానిని వెంటనే రైతులకు తెలియజేయాలని అన్నారు.

# సభాపర్వంలో సెగలు

**(మొదటి పేజి తరువాయి)**
అయితే.. స్పీకర్ ఓం బిర్లా తరు వాత చర్చల్లో అందుకు అను మతి స్తానంటూ చెప్పారు. అయినా సరే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ, సీపీఐ(ఎం), సీపీఐ, ఎన్‌సీపీ తదితర ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు ప్రధాని మాట్లాడాల్సిందే నని పట్టుబట్టారు. సభ మొదలైన కాసేపటికే మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతి పక్షాలు పట్టువీడకపోవడంతో సభ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది. తరువాత ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడం తో చివరకు నేటికి సభను వాయిదా పడింది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్య రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఏ అంశంపై అయినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కిరణ్ రిజిజు మరింత వివరణ ఇస్తూ, మధ్యాహ్నం 2.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉందని, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంటే వాళ్లు (ప్రతిపక్ష ఎంపీలు) సభలో నిరసన తెలుపుతున్నారని, సమావేశాల తొలిరోజే ఇలా చేయడం సరికాదని అన్నారు.లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ తనను మాట్లాడనివ్వట్లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ సమావేశాల్లో అధికార పక్షం పక్షపాతంతో వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడటానికి అనుమతి ఇచ్చారని, తనకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. 'పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. కానీ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నాతో సహా ప్రతిపక్ష సభ్యులను అనుమతించలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం వైపు ఉన్న వాళ్లను మాట్లాడేందుకు అనుమతించినప్పుడు మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వడమే సంప్రదాయం. నేను లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు నాకు ఉంది. కానీ వారు నన్ను మాట్లాడనివ్వట్లేదు. అభిప్రాయాలను తెలియజేసే అవకాశం నాకు ఇవ్వట్లేదు' అని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావిస్తూ.. వాళ్లు చర్చించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతను కూడా మాట్లాడనీయాలని, ఆయన మాట్లాడేందుకు లేచినప్పుడు అనుతించాల్సి ఉంటుందని అన్నారు.
అవినీతికి పాల్పడిన అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మపై వేటుకు రంగం సిద్ధమైంది. భారీగా నోట్ల కట్టలు పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై అభింశసన తీర్మానాన్ని ఎంపీలు పెట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజునే పార్టీలకతీతంగా ఇరు సభల్లోని 200ల మంది తీర్మానంపై సంతకాలు చేశారు. అనంతరం ఆ పత్రాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217, 218 కింద జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి బీజేడీ, కాంగ్రెస్, జేడీయూ, సీపీఐ(ఎం), ఎన్‌సీపీ తదితర పార్టీల ఎంపీలతో పాటు వివిధ పార్టీల సభ్యులు కూడా మద్దతు తెలిపారు. అభిశంసన తీర్మానంపై సంతకాలు చేసిన వాళ్లలో రవిశంకర్ ప్రసాద్, రాహుల్ గాంధీ, సుప్రియా సూలే, కెసి వేణుగోపాల్, .కె.రాధాకృష్ణన్ తదితరులు ఉన్నారు. రాజ్యసభలోనూ జస్టిస్ వర్మను తొలగించాలని తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. 50 మంది ఆయనను తొలగించాలని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్‌ను కోరారు.

# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

**(మొదటి పేజి తరువాయి)**
తన పదవీ కాలంలో మద్దతుగా నిలిచినందుకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, పార్లమెంటు సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నట్టు వివరించారు. దేశ ఉజ్వల భవిష్యత్తుపై చాలా విశ్వాసం ఉన్నదని జగదీప్ ధన్కర్ తన రాజీనామా లేఖలో వివరించారు. ఈ మేరకు భారత ఉపరాష్ట్రపతి ఎక్స్ ఖాతా.. రాష్ట్రపతికి ఆయన పంపిన లేఖను పోస్ట్ చేసింది. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్కర్.. తన పదవికి రాజీనామా చేయటం గమనార్హం.
జగదీప్ ధన్కర్.. 2022, ఆగస్టు 11న భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 2027 వరకు ఆయన పదవీ కాలం ఉన్నప్పటికీ.. దానికి రెండేండ్ల ముందే రాజీనామా చేశారు. ఆయన అంతకముందు 1990-91 మధ్య కేంద్ర మంత్రిగా పని చేశారు. 2019-22 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన సేవలందించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న సమయంలో ఆయనకు, అక్కడి మమతా బెనర్జీ సర్కారు మధ్య తరచూ విభేదాలు తలెత్తాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గవర్నర్‌గా జగదీప్ ధన్కర్‌ను నియమించి కావాలనే రాజకీయాలు చేస్తోందన్న విమర్శలు ఆ మధ్య ప్రతిపక్షాల నుంచి వెల్లువెత్తాయి. అయితే గవర్నర్‌గా ఉన్న ఆయనను.. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలో గల ఎన్డీయే ప్రభుత్వం ఉపరాష్ట్రపతిని చేయటం గమనార్హం. ఉపరాష్ట్రపతిగా ఉన్న ఆయన.. రాజ్యసభ చైర్మెన్‌గా కూడా పని చేశారు. సభలో ఆయన వ్యవహారశైలిపై ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా పలు సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేశారు. బీజేపీకి అనుకూలంగా ఆయన వ్యవహారముండేదని విమర్శలూ వారి నుంచి వచ్చాయి.

# దిగొచ్చిన ప్రభుత్వం

**(మొదటి పేజి తరువాయి)**
జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

**(మొదటి పేజి తరువాయి)**
ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫాస్ట్రక్చర్ ఏర్పాటు-చేయాలని ప్రణాళిక చేశారు.
గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

హైదరాబాద్,**జూలై 21, ప్రజావినికిడి,**
స్థానిక ఎన్నిక ల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్‌ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్‌ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్‌ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు.రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండి పడ్డారు. కాంగ్రెస్ అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్న సాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శి ంచారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని మాజీమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాలనకు, కాంగ్రెస్ పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ప్రజలు బిఆర్‌ఎస్ పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

**/న్యూఢిల్లీ,జూలై 21, ప్రజావినికిడి,** బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు-బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలోరామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా? ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్‌ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 22 జూలై 2025



## బొల్లారం మున్సిపాలిటీలో బోనాల ఉత్సవంలో
## పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**ప్రజావినికిడి,(బొల్లారం):** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు,హారతులు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొని భక్తులలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. మన భక్తి,మన ఏకత్వం ఈ పండుగ ద్వారా ప్రతిఫలిస్తోంది. తల్లి ఆశీస్సులతో అందరికీ శాంతి, సంతోషం కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

## అమీన్పూర్ మున్సిపాలిటీలో
## ఘనంగా ఆషాడమాస బోనాలు

### బోనాల ఉత్సవంలో పాల్గొన్న కాటా సుధా శ్రీనివాస్ గౌడ్





**ప్రజావినికిడి,(అమీన్పూర్):** ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇక్రిసెట్ కాలనీ శివ సాయి రామ్ నగర్ కాలనీ లింగమయ్య కాలనీలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆమె ఆలయాన్ని సందర్శించి అమ్మవారి లను దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులతో కలిసి హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా కాట సుధా రాణి మాట్లాడుతూ,బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు ప్రతిరూపం అని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్య శాంతి సంతోషం నిండిన జీవితం కలగాలని కోరారు.

## అంగరంగ వైభవంగా నాగులమ్మ
## దేవాలయంలో బోనాలు..



**ప్రజావినికిడి,(పటాన్చెరువు):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం రామచంద్రపురం సాయి నగర్ కాలనీ బస్ డిపో రోడ్డు నాగులమ్మ దేవాలయం వద్ద కుటుంబ సమేతంగా బోనాలు పండుగలు పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి అలాగే రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ కాలనీ పెద్దలు దేవేందర్ రెడ్డి,పెంట రెడ్డి,లక్ష్మణ్ యాదవ్, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జీడిమెట్ల గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి జీడిమెట్ల గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా సోమవారం అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో ప్రతి ఏటా ఘనంగా జరుపుకునే పండుగ బోనాల పండుగ అని అన్నారు. అమ్మవారి కృప కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఇందిర మహిళ శక్తి సంబరాలను విజయవతం చేయాలని
## పిలుపు నిచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోనీ రెడ్ రోస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఇందిర మహిళ శక్తి సంబరాలను విజయవంతం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అన్ని మండల పార్టీ అధ్యక్షులు,మహిళ సమాఖ్య సిబ్బంది,నియోజకవర్గ మహిళ అధ్యక్షులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు షాద్ నగర్ పట్టణంలోనీ రెడ్ రోజ్ ఫంక్షన్ లో నిర్వహించే ఇందిర మహిళ శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ మహిళా సంఘాలకు మంజూరైన వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు ఇతరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో

# క్వాలిటీ భోజనం కరువు..

### స్వయంగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోనే నాణ్యతకు తిలోదకాలు..

### ఉడకని అన్నం, ఉప్పుకూరలు తినేది ఎట్లా..?

### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల కంటే 5 రూపాయల భోజనమే బెస్ట్..

### ప్రైవేటు హోటల్స్ కంటే అధిక రేట్లు ఎవరికి ఉపయోగం..

### ధరలు ఎక్కువ, నాణ్యత తక్కువ ప్రజల జేబులకు చిల్లు..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని మహిళల అభివృద్ధికి కంకణం కట్టుకుంది వాళ్ళని ఏదోరకంగా లక్షాధికారులు చేయాలనే సంకల్పంతో కొత్త కొత్త ఆలోచనలు చేస్తోంది కొత్త కొత్త పథకాలు ప్రవేశపెడుతోంది. దానికి తోడు గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిరా మహిళా శక్తి పేరుతో క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారు. ఇక్కడ వరకు ఆలోచన బాగున్న క్యాంటీన్ నిర్వహకులు మాత్రం ముఖ్యమంత్రి ఆశయాలను మంట కలుపుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే 5 రూపాయల భోజనం కంటే అధ్వాన్నంగా ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లలో భోజనం ఉందని మరి అలాంటి భోజనానికి కూడా 100 రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉడకని అన్నం,అధిక ఉప్పుతో కూరలు, లేదా కారం తో కూరలు,రుచి లేని సాంబార్ ఎలా తినాలంటూ కొంతమంది ప్రైవేటు హోటలను వెతుక్కుంటున్నారు. అన్నం ఉడకకుంటే తినలేం తిన్న షుగర్ వస్తుంది దానికి తోడు బీపీలు షుగర్లతో నగరవాసులు చాలామంది ఉన్నారు. అధిక ఉప్పు వేసి వాళ్ళ ఆరోగ్యంతో ఇందిరా మహిళ క్యాంటీన్ నిర్వాహకులు.. చెలగాటమాడుతున్నారు. ఇలా నాణ్యతలేని నాసిరకం భోజనాలు పెట్టి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడడం తో పాటు జేబులు గుల్ల అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకంటే తక్కువ ధరకే ఫుట్ పాత్ లపై పెడుతున్న ప్రైవేటు భోజనాలు బ్రహ్మాండంగా ఉంటాయని పేరుకు ఫుట్ పాత్ పైన అయిన కొంతమంది నాణ్యతను పాటిస్తారని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళ క్యాంటీన్లలో నాణ్యత అస్సలు పాటించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన మహిళా క్యాంటీన్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొద్ది నెలలకే క్యాంటీన్ లో పూర్తి నాణ్యత లోపించిన భోజనం పెడుతున్నారని పలువురు వాపోతున్నారు. జిహెచ్ఎంసి అన్ని విభాగాలకు సంబంధించిన పనుల నిమిత్తం కొరకు కార్యాలయానికి ప్రజలు ఆఫీసులకు వస్తుంటారు. వాళ్ల,వల్ల పనుల ముగించుకొని క్యాంటీన్ కి వెళ్లి భోజనం చేస్తుంటే నాణ్యత లోపం కొట్టొచ్చినట్టు కనపడుతుందని ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న పాత క్యాంటీన్ భోజనం అత్యంత అధ్వానంగా ఉంటుందని దానికి తగ్గట్లుగానే ఇందిరా మహిళ క్యాంటీన్ భోజనం ఉన్నదని అధ్వాన్న భోజనం పెట్టడానికి ఈ రెండు క్యాంటీన్లు పోటీపడుతున్నట్లు మారింది పరిస్థితి అన్నారు. నాణ్యమైన భోజనం పెట్టాలన్న ఆలోచన క్యాంటీన్ నిర్వహకులకు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ క్యాంటీన్ నిర్వహణ కోసం నాణ్యమైన నిర్వాహకులు రాకోకపోగా రెకమండేషన్ తో వచ్చిన వాళ్లకు ఇవ్వడం వల్ల ఇలా అధ్వాన్న టిఫిన్లు, భోజనం ఉంటుందని ఒక్కసారి కమిషనర్, మేయర్,డిప్యూటీ మేయర్ ఉన్నత అధికారులు సడన్ గా వచ్చి ఇక్కడ భోజనం చేస్తే వాళ్ళ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో వాళ్లే గమనించుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అంతేకాకుండా అన్ని రంగాలలో ముందుండాలని ప్రభుత్వ లక్ష్యము దానిలో భాగంగానే మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో నాణ్యమైన భోజనం,టిఫిన్ లు ఇవ్వాలని తెరమీదకి తీసుకువచ్చారు. అందులో భాగంగా ప్రారంభ దశలో అన్ని రకాల వంటకాలు రుచికరంగా ఉండేవని కానీ రాను రాను రాజు గుర్రం గాడిద అయిందన్న చందంగా పరిస్థితి అధ్వానంగా మారిందని ప్రజలు అంటున్నారు. కానీ ఇప్పుడు అలాంటి క్వాలిటీ పరమైన భోజనము మూడు, నాలుగు రకాలలో క్రరీస్ నాణ్యత లోపం, అధికంగా ఉప్పు వేయడం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని, అన్నం అసలు ఉడకడం లేదని బియ్యం నానబెట్టుకొని తిన్నట్లుగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో స్వయంగా కమిషనర్, మేయర్ ఉండే చోట ఇలా అధ్వాన్నంగా ఉంటే మిగతా జోనల్ లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంత పెద్ద జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో క్యాంటీన్ కు స్థలం లేక ఇరుకున ఉందని, దారిలో టేబుల్స్ వేసుకొని కూర్చునే పరిస్థితి ఏర్పడింది, దానికి తోడు నాణ్యతలేని భోజనాలు ఇలా ఉంది జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని పరిస్థితి. కానీ ఇప్పటికైనా నగర మేయర్,కమిషనర్ ఈ క్యాంటీన్ మీద దృష్టి సారించి జిహెచ్ఎంసికి వివిధ రకాల పనులతో వచ్చిన వారికి నాణ్యత భోజనం అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## నంది హిల్స్ కాలనీలో నెలకొన్న సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ రావుల శేషగిరి..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి గాజులరామారం డివిజన్ నంది హిల్స్ లో నెలకొన్న పలు సమస్యలపై పాదయాత్ర చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో నంది హిల్స్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రాంబాబు ట్రెజరర్ శరత్ శివరామకృష్ణ కుమార్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అడ్వైజర్,జగదీష్ కుమార్ రెడ్డి,సురేష్ ఆగస్త్యయ్య జంగారెడ్డి, రాకేష్,శ్రీను,ఆవుల నరేష్,స్థానిక కాలనీవాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బోనాల పండగ వేడుకల్లో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి లోని కుత్బుల్లాపూర్ గ్రామం,అంగడిపేట్ గ్రామం,చంద్రా నగర్,రంగారెడ్డి నగర్ లలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషి మరువలేనిది

### : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 – సూరారం డివిజన్ టిఎస్ఐఎసి కాలనీలో నిర్వహించిన "గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై గుమ్మడి ఆంజనేయులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషిని గుర్తు చేసుకున్నారు. అతిపెద్ద పారిశ్రామికవాడైన జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నాడు కార్మికుల ఆకలిని తీర్చిన వ్యక్తి గుమ్మడి ఆంజనేయులు అని, షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి, సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బట్ట కృష్ణ,బొడ్డు వెంకటేశ్వర్ రావు,డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,డివిజన్ జనరల్ సెక్రటరీ సిద్దిక్, నాయకులు చెక్క సురేష్,బర్ల శీను, సాయి బాబా, పలువురు నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థను భ్రష్టుపట్టించిన మీకు మాట్లాడే అర్హతలేదు..

### విలేకరుల సమావేశంలో కిషోర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** వ్యవస్థను భ్రష్టుపట్టించిన మీకు మాట్లాడే అర్హత్వలేదని,స్థాయిని మరచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మైనంపల్లి హన్మంత్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు హర్షించరని,స్థాయిని మరిచి మీ నాయకుని మెప్పుకోసం అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, ఎమ్మెల్సి శంబిపూర్ రాజులకు హితవుపలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు పై ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం డి.పి.పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిషోర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి



విమర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ఉద్యమ కారులను మరిచి కుటుంబ సభ్యులకు పదవులు ఇప్పించుకున్న ఘనత శంబిపూర్ రాజుది కాగా,హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకునే మీరు సార్వత్రిక ఎన్నికల సమయంలో విచక్షణ కోల్పోయి మా నాయకుడు శ్రీశైలం గౌడ్ పై డిబేట్ లో ఘర్షణ చేసి అందరూ చూస్తుండగా దాడిచేసిన ఘనత మీదంటూ ఎమ్మెల్యే వివేకానందను విమర్శించాడు,ఫోన్ ట్యాపింగ్ తో వ్యవస్థను భ్రష్టుపట్టించిన మీకు మా నాయకులపై మాట్లాడే అర్హత లేదన్నాడు,పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ లో ఏం అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మీకు రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావుని ఆయనను విమర్శించడం తగదన్నారు,ఏ పార్టీ లో ఉన్న ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావు అన్నాడు,అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి మీకు లేదన్నాడు,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధుయాదవ్,కుమార్ యాదవ్,అక్బర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు..

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవతల ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి..

### అమ్మ దయవల్ల అందరూ సంతోషంగా ఉండాలి... ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలి..

### అత్తాపూర్ లో బోనమెత్తిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):** నియోజకవర్గం నుండి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలకంటి ప్రకాష్ గౌడ్ ఆషాడ మాస బోనాల శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అత్తాపూర్ లో అమ్మవారికి సమర్పించేందుకు బోనమెత్తారు. బోనాన్ని నెత్తిన ధరించి అమ్మవారికి బోనాన్ని సమర్పించి తన మొక్కులు నెరవేర్చుకున్నారు. గ్రామ దేవతలను పూజించడం వలన అంతా మంచే జరుగుతుందని, బోనాల పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,అందరి కోరికలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. 19వ శతాబ్దంలో ప్రారంభమైన ఈ బోనాల ఉత్సవాలు నేటికీ అంగరంగ వైభవంగా జరుగుతూ దిన దిన ప్రవర్ధమానమై ప్రజలందరిలో ఆత్మీయ కలయికను పెంచుతున్నాయని ఆయన అన్నారు. హైదరాబాద్



మహానగరంలో బోనాల పండుగలు పెద్ద ఎత్తున జరుగుతాయని,తను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి దయవలన నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచానని, ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం అమ్మవారు కల్పించినందుకు అమ్మవారికి శతకోటి వందనాలు తెలిపారు. తెలంగాణకే ప్రత్యేకమైన బోనాల ఉత్సవాలు హైదరాబాదు నగరంలో ఘనంగా జరిగాయని, మహిళలు యువతీ యువకులు బోనాల పండుగలో పాల్గొని అమ్మవార్లకు నైవేద్యాలు,ఘటాలు సమర్పించడం, బోనాల పండుగ ఆనవాయితీని అందరూ ఘనంగా జరిపించడం, ప్రజలందరూ భక్తి మార్గంలో నడవడం చాలా అద్భుతమైన విషయమని అన్నారు. గ్రామ దేవత అమ్మవార్ల దయవలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో వెలుగొందాలని, అందరికీ విజయం చేకూరాలని,ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో నడవాలని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని అందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారికి బోనాన్ని సమర్పించారు.

## సిద్దాపూర్ లో ఘనంగా బోనాల పండుగ

### హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### పాల్గొన్న సీనియర్ నాయకులు ఎమ్మె సతయ్యనారాయణ



**ప్రజావినికిడి,(కొత్తూరు):** మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సోమవారం బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,ఎమ్మె సతయ్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్యానాయక్, నరేందర్ రెడ్డి,శివా చారి,వడ్డె మల్లేష్,మహేష్,పట్లావత్ రమేష్,నావజ్ రెడ్డి, వడ్డే మహేష్ బాబురాజ్,జనార్దన్ చారీ,జెంబారి కుమర్,రాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగ సందర్భంగా పలు దేవాలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా..

**ప్రజావినికిడి,(నాగోల్):** మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కోరారు. బోనాల పండుగ సందర్భంగా అలకపూరి లోని హౌసింగ్ బోర్డు ఫేస్ 2 అలాగే కొత్త పేట గ్రామం,ప్రజయ్ నివాస్ అలాగే బండ్ల గూడ,తట్టన్నారం మొదలైన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## ఫలహారం ఘటల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బోనాల పండుగ నేపథ్యంలో మన్సూరాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్ నందు జరిగిన ఫలహారం ఘటల్లో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులుకార్యకర్తలు కాలనీవాసులు ఇతరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ర్యాలీ, ధర్నా..





**ప్రజావినికిడి,(భూపాలపల్లి):**దజర్నలిస్టులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం భూపాలపల్లి జర్నలిస్టులు కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగిన ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలిలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు రోడ్డు పై బైటాయించి ప్లకార్డులతో ధర్నా నిర్వహించి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.నేటి మంత్రుల పర్యటన ప్రోగ్రామ్ కవరేజ్ ను కూడా బహిష్కరించినట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కేపి వాహనంపై దాడిని ఖండించిన తెలంగాణ బీసీ మహాసభ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
వ్యక్తి భావ ప్రకటనకు స్వేచ్ఛ కల్పిస్తూ సమాజంలోని మంచి చెడులను అందరికీ వివరించాలనే గొప్ప సత్సంకల్పంతో ఆవిర్భవించినదే జర్నలిజం.కత్తి కన్నా కలం గొప్పదని చెప్పడానికి ప్రత్యక్ష నిదర్శనం ఈ జర్నలిజం. సమాజాన్ని ప్రక్షాళన చేయాలన్నా రాజకీయాన్ని స్ఫటిక సాదృశ్యంగా సమాజం ముందు నిలపాలన్నా ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళాలన్నా ప్రజల బాధలని ప్రభుత్వాలకు చేరవేయాలన్నా...మనకు ముందుగా గుర్తుకు వచ్చేది.పత్రికలు పాత్రికేయులు.వీరు అన్ని వర్గాల వారికి వారధిలా పని చేస్తూ ప్రజల మధ్య గొప్ప సంఘీభావాన్ని సామరస్యతను సృష్టించడంలో ముందుంటారు.నిష్పక్షపాత ధోరణితో వ్యవర్తించే జర్నలిస్టులపై అక్కసు పెంచుకున్న కొందరు ఈ మధ్య తమ సంకుచిత భావాన్ని ప్రదర్శిస్తూ దాడులు జరుపుతున్న సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం.ఈ నేపథ్యంలో షాద్ నగర్ పట్టణ సీనియర్ జర్నలిస్ట్ ఖాజా భాష వాహనంపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి అందరూ పడుకున్న సమయంలో దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టడం అత్యంత హేయమైన చర్యగా భావించవచ్చు.ఇది పిరికిపందచర్యగా అభివర్ణించవచ్చు. సమాజ హితం కోరి తమ మేధస్సును పణంగా పెట్టి ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన జర్నలిస్టులపై అనుచితంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునే పరిస్థితికి మూల కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బిసి మహాసభ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణాజి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ ,రంగారెడ్డి జిల్లా యువత విభాగం ఉపాధ్యక్షులు మంగ అశోక్ తదితరులు సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషను పరామర్శించి సంఘీభావం తెలపడం జరిగింది.

## ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి%పోచారం...వెలిమినేడు గ్రామాలలో సోమవారం ఉదయం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలలో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన సమావేశలాలో పాల్గొన్న గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి...శ్రీ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి...వైస్ చైర్మన్ శ్రీ మంఖాల కరుణాకర్.. పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి..మండల పార్టీ అధ్యక్షులు శ్రీ జడల రవీందర్ రెడ్డి తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పలువురు సీనియర్ నాయకులు..ఆయా గ్రామాల కాంగ్రేస్ పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ని కలిసిన మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీకృష్ణ..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**సోమవారం రోజు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ,ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఖర్గే కు పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉన్నత పదవుల్లో కొనసాగాలని కోరుకున్నారు.నాయకత్వ విలువలలో నిలకడగా, దశాబ్దాల రాజకీయ అనుభవంతో దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఖర్గే కు శుభాకాంక్షలు తెలుపుతూ,కాక తో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసి మంత్రివర్యులు ఎంపీ ఆయన ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా పార్టీ, దేశ రాజకీయాలపై సాదర చర్చలు కూడా జరిగాయి.

# పల్లెల్లో స్థానిక సందడి..

**అనంతగిరి: జూలై 21, ప్రజావినికిడి,**
ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు మొదలు పెట్టడంతో పల్లెల్లో సందడి నెలకొంది అనంతగిరి మండలంలో వివిధ పార్టీల మద్దతుతో భారీలో నిలబడాలనుకుంటున్న ఆశావాహులు జనం ఆదరణ కోసం అప్పుడే గ్రామాల్లో తిరుగుతున్నారు. జనం పట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పండగలు శుభకార్యాలలో పాల్గొంటూ నిత్యం జనం మధ్య కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఏ వేడుకలైన ముందుండి పూజలు చేస్తున్నారు. ప్రజలకు ఏర్పాట్లు కల్పించడంలో చొరవ తీసుకుంటున్నారు. ఎవరైనా ప్రమాదాలకు గురైనా ఆరోగ్యం బారిన పడినా ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తున్నారు. ప్రజల నోట్లో నాలుకలా మెసిలేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ప్రధాన పార్టీలు ఈసారి యువతకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశాలు ఉండడంతో కొత్త తరం నేతలు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మండలంలోని 20 గ్రామపంచాయతీలు ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో అన్ని స్థానాల్లో పాగా వేసేందుకు వ్యూహాలు రచిస్తుంది. అన్ని పార్టీల అధ్యక్షులు గ్రామాల వారీగా ముఖ్య నాయకులు పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల గుర్తించి ఆరతిస్తున్నట్లు సమాచారం. అన్ని అనుకూలిస్తే మరో పది రోజుల్లో స్థానిక ఎన్నికల షెడ్యూలు విడుదల అయ్యే అవకాశం ఉంది...

# శ్రీ రామ నగర్ కాలనీ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

## స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
సోమవారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో పర్యటించడం జరిగింది.
ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో 27,00,000 లక్షల రూపాయలతో రోడ్లు అభివృద్ధి చేసినందుకు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అనంతరం కాలనీలో కొంతమేర రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని,నూతన కరెంటు స్తంభాలు వేయించాలని వీధిదీపాలు పెట్టించాలని కాలనీ సభ్యులు కార్పొరేటర్ నీ కోరడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరలోనే కాలనీలో ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి ట్రెజర్ రవీందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్,నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లా రెడ్డి,భూపతి రెడ్డి,వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రంగ రెడ్డి,లక్ష్మీ నారాయణ,కృష్ణ, పుష్పాల్ రెడ్డి,రాధ కృష్ణ,పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**భూపాలపల్లి/జూలై 21, ప్రజావినికిడి,**యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పంమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు.అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని



సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.
అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.

# ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

### అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు



అమరావతి,**జూలై 21, ప్రజావినికిడి,** ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో జీరో ఫేర్ టికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఏ రాష్ట్రాలకు ఎంత భారం అనే అంశంపై చర్చించారు. ఉచిత ప్రయాణంతో లబ్ధి, 100 శాతం రాయితీ వివరాలను మహిళలకు ఇచ్చే జీరో ఫేర్ టికెట్‌లో పొందుపర్చాలన్నారు. ఈ పథకం ఆర్టీసీకి భారం కాకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. నిర్వహణ వ్యయం తగ్గింపుతో సంస్థను లాభాల బాట పట్టించాలన్నారు. లాభాల ఆర్జన విధానాలు, మార్గాలపై కార్యాచరణ రూపొందించాలి. రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులే కొనుగోలు చేయాలని సూచించారు. . ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్‌గా మారిస్తే నిర్వహణ వ్యయం తగ్గుతుంది. ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి. అన్ని ఆర్టీసీ డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు–పై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. అయితే ఉచిత బస్సులను కేవలం జిల్లా ప్రయాణాలకే పరిమితం చేశారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యాన్నిప్రకటించారు. ఈ క్రమంలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఆర్టీసిపై ఎం భారం పడుతుందనే విషయంపై చర్చిస్తున్నారు. అలాగే లెక్కలు తీస్తున్నారు.

--------------

## స్మార్ట్ మీటర్ల బిగింపు దుష్ప్రచారం: గోట్టిపాటి

ఒంగోలు,**జూలై 21, ప్రజావినికిడి,** వైకాపా హయాంలో నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అందరికీ శిక్ష పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో చట్టం తన పని తాను చేస్తోందని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని గతంలో చెప్పాం. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదు. ఎక్కువ విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. వైకాపా హయాంలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 'తల్లికి వందనం' ద్వారా రూ.10వేల కోట్లు– అందజేశాం. విద్యార్థులకు కావాల్సిన వస్తువులన్నీ మంచి క్వాలిటీ–తో ఇచ్చాం. రాజకీయ నాయకుల ఫొటోలు వేయకుండా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశాం. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది.' అని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## వివేకా హత్య కేసులో విచారణ

### సిబిఐ అభిప్రాయం కోరిన సుప్రీం



న్యూఢిల్లీ**జూలై 21, ప్రజావినికిడి,** మాజీ మంత్రి వివేకా హత్య కేసు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో మూడు అంశాలపై సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీబీఐ, సునీత సవాల్ చేశారు.సీబీఐ అభిప్రాయం చెప్పాక అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తుందా? లేదా? కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వేసిన క్లోజర్ రిపోర్టుపైనా సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏక కాలంలో కొనసాగించే అవకాశం ఉందా? అని సీబీఐ అభిప్రాయాన్ని న్యాయస్థానం అడిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న అవినాష్ రెడ్డి సహా పలువురి బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో వివేకా కుమార్తె సునీత, సీబీఐ పిటిషన్ దాఖలు చేశారు. అవినాష్ రెడ్డితో పాటు– పలువురు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ ఇచ్చింది.

## నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

### విదేశీ మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

### లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



న్యూఢిల్లీ,**జూలై 21, ప్రజావినికిడి,**ంఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు– తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ పక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు పక్రియలో నిష్పాక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు పక్రియను అందరూ గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి విమాన ప్రమాద దర్యాప్తులు అంతర్జాతీయంగా ఒక నిర్దిష్ట పక్రియను అనుసరిస్తాయని మంత్రి వివరించారు. భారతదేశం కూడా ఈ అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉందని, ఈ దర్యాప్తు ఆ దిశగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద కారణాలను గుర్తించేందుకు సమగ్ర విశ్లేషణ జరుగుతోందని, తుది నివేదికలో అన్ని వివరాలు స్పష్టమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంపై లోక్‌సభలో జరిగిన చర్చల సందర్భంగా, కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

# పీఎమ్ఎస్‌హెచ్‌ఆర్ఐ పథకం 953 పాఠశాలల ఎంపిక

### జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు

### విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు మంత్రి జయంత్ సమాధానం



న్యూఢిల్లీ,**జూలై 21, ప్రజావినికిడి,**
:ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎమ్ఎస్‌హెచ్‌ఆర్ఐ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశముందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 953 పాఠశాలలను ఎంపిక చేసినట్లు– వివరించారు. ఆ జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అందుకోసం రూ. 1620.6 లక్షలు వినియోగిస్తామన్నారు. ఛాలెంజింగ్ మెథడ్‌లో భాగంగా ఏడు దశల్లో 935 పాఠశాలలు ఎంపిక చేసినట్లు– కేంద్ర మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. రాష్ట్రంలో పీఎమ్ఎస్ఆర్ఐ పథకం కింద జిల్లాల వారీగా అభివృద్ధి కోసం ఎంపిక చేసిన పాఠశాలల సంఖ్య, నిర్మించాల్సిన సదుపాయాలు, నిధుల కేటాయింపుతోపాటు– ఈ పథకంలో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశం ఉందా? అనే అంశాలు తెలియజేయాలంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి రాత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఈ పాఠశాలలు.. విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం మాత్రమే కాకుండా సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధితో పాటు– నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తాయని స్పష్టం చేశారు. ఈ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు, సైన్స్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీలు, ఎల్.ఈ.డి లైటింగ్, ఔషధ తోటలు, గ్రీన్ కంపోస్టింగ్ యూనిట్లు– ఏర్పాటు–
చేయడం ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు– వివరించారు. పారదర్శక పోటీ– పద్ధతిలో ఈ పాఠశాలల ఎంపిక జరిగినట్లు– తెలిపారు. ఈ పాఠశాలలకు అవసరమైన సదుపాయాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సమర్పిస్తుందని.. ఆ ప్రతిపాదనలను ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు ఆమోదిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద అత్యధికంగా కర్నూలు జిల్లాలో 54 పాఠశాలలు, విశాఖపట్నంలో కేవలం 6 పాఠశాలలు మాత్రమే ఎంపి–కై–నట్లు– ఆయన గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు. ఇక ఎన్టీఆర్ జిల్లాలో ఈ పథకం కింద 29 పాఠశాలలు ఎంపిక కాగా.. ఈ పాఠశాలల కోసం రూ.3,404.1 లక్షలు నిధుల కేటాయించామని చెప్పారు. అందులోభాగంగా రూ.1628.2 లక్షలు నిధులు విడుదల చేసి.. రూ.1620.6 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. ఈ పాఠశాలల అభివృద్ధిలో ప్రధానంగా సైన్స్ ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, డిజిటల్ బోర్డులు, రఊఉ లైటింగ్, గ్రంధాలయాలు, ఆటల మైదానాలతోపాటు– 'గ్రీన్ స్కూల్స్' లక్ష్యంగా ఉన్నాయని విద్యా శాఖ సహాయ మంత్రి తెలిపారు. అలాగే జాతీయ విద్యా విధానం – 2020లో పేర్కొన్న అన్ని అంశాలను ఆచరణలో పెట్టే విధంగా ఈ పాఠశాలలు తీర్చిదిద్దబడుతున్నాయని పేర్కొంది. పారదర్శక పోటీ– పద్ధతిలో ఎంపిక చేసిన ఈ పాఠశాలల్లో విద్యార్థులకు సమాన అవకాశాలు, ఆధునిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.

# ఆధారాలతోనే ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్

### జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు -హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



శ్రీసత్యసాయి,**జూలై 21, ప్రజావినికిడి,**
అవనీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపి మిధున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు–కు చర్యలు తీసుకుంటున్నట్లు– వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించి ఫైళ్ల దహనం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగు తూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడి పై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు. ఇక గుహ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ విడుదల చేసారు అన్నారు. అలాగే డిఫెన్స్ పరిశ్రమ మడకశిరలో రాబోతుందని ఆమె తెలిపారు. ఒక్క ఛాన్స్ అన్న పాపానికి 20 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లనుందని ఆమె గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాడు– నేడు కార్యక్రమం అంతా పైన పటారం.. లోన లోటారంలా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమంపై విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు. భార్యలు భర్తలను హత్య చేసే విషయంలో టీవీ సీరియల్స్ , సినిమాల ప్రభావం ఎక్కువగా ఉందని మాట్లాడారు. వీటిపైనా ఆలోచన చేయల్సి ఉందన్నారు.

# ఏపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

### హెచ్చరించిన వాతావరణ శాఖ -వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు



విశాఖపట్నం,**జూలై 21, ప్రజావినికిడి,**ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.

# అజ్ఞాతంలోకి మాజీమంత్రి పేర్నినాని

### పోలీసుల ముమ్మర గాలింపు



అమరావతి**జూలై 21, ప్రజావినికిడి,**రె:హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పీఎస్ లో టీ–డీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 8న పామర్రులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ దక్కలేదని ఖంగుతిన్న పేర్ని నాని సైలెంట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈనెల 22న హైకోర్టు విచారణ తరువాత పేర్ని నాని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.



# మరో ఆసక్తికర పోరుకు టీమిండియా సిద్ధం

- మాంచెస్టర్ వేదికగా నేటి నుండి నాలుగో టెస్ట్
- ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్

ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 1-2తో వెనుకంజలో నిలిచిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. 11 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టీమిండియా టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించడం కీలకం. ఓడినా.. డ్రా అయినా సిరీస్ గెలిచే అవకాశాలను టీమిండియా కోల్పోతుంది. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ విజయం కోసం టీమిండియా గత 18 ఏళ్లుగా నిరీక్షిస్తోంది. 2007లో చివరిసారిగా భారత్.. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. అయితే మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత్‌కు మెరుగైన రికార్డ్స్ లేవు. ఈ మైదానంలో భారత్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. మొత్తం 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ ఐదు మ్యాచ్‌లు డ్రా చేసుకొని నాలుగింటిలో ఓడింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధిస్తే 89 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది. 1936లో మహారాజ కెప్టెన్సీలో భారత్ మాంచెస్టర్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కటి గెలవలేదు. నాలుగో టెస్ట్‌లోనూ టీమిండియా ఓటమిపాలైతే.. ఒకే వేదికగా 10 ప్లస్ మ్యాచ్‌లు ఆడి ఒక విజయం సాధించిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంటుంది. ప్రస్తుతం భారత్ మాంచెస్టర్‌తో పాటు బార్బోడస్ వేదికగా తొమ్మిదేసి మ్యాచ్‌లు ఆడి ఒక్క విజయం సాధించలేదు. మరే జట్టు కూడా ఇలాంటి ఫీట్ నమోదు చేయలేదు. ఈ జాబితాలో ప్రస్తుతం ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక భారత్‌తో సమంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా.. కరాచీ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఐదింటిలో ఓడి 4 డ్రా చేసుకుంది. బంగ్లాదేశ్ డాకా వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. బార్బోడస్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. మాంచెస్టర్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి నాలుగింటిలో ఓడటంతో పాటు ఐదింటిలో ఓటమి తప్పించుకుంది. శ్రీలంక లండన్ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి మూడింటిలో ఓడి 6 డ్రా చేసుకుంది.

# బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో ఆ ఇద్దరు



బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీకి జులై 19తో 70ఏళ్లు నిండాయి. దీంతో బోర్డు రాజ్యాంగం ప్రకారం గరిష్ట వయోపరిమితి దాటడంతో బిన్నీ తన పదవికి అనర్హుడవుతారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ లో జరిగే వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశం..వరకు బిన్నీ కొనసాగుతాడా లేదా ఉపాధ్యాక్షుడు రాజీవ్ శుక్లాకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించి ఆయన తప్పకుంటాడా అనే విషయంపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. అంతేకాదు జాతీయ క్రీడా బిల్లు ముసాయిదా రూపంలో మరో ట్విస్ట్ బిన్నీకి అనుకూలంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో నూతన క్రీడా బిల్లును ప్రవేశపెడతారు. ఈ డ్రాఫ్ట్ ప్రకారం పాలకుల వయోపరిమితిని 70 నుంచి 75ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించారు. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొందినట్లయితే..జాతీయ క్రీడా సమాఖ్యలకు అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది.బీసీసీఐ కూడా ఎన్ఎస్ఎఫ్ కావడంతో చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల్లో కూడా ఎక్కడా వయోపరిమితులను విధించలేదు. ఇలా చూస్తే బోర్డు అధ్యక్షుడిగా బిన్నీ మరో 5ఏళ్లు కొనసాగే అవకాశం ఉంటుంది. ఇదే విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, న్యాయనిపుణులతో బిన్నీ ఈపాటికే చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు బోర్డులో చక్రం తిప్పగల పెద్దలు కూడా మరో 3ఏళ్లు బిన్నీనే కొనసాగించాలని భావిస్తున్నారట. కొందరు మాత్రం కొత్త బిల్లు వచ్చేంత వరకు శుక్లాకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించాలనుకుంటున్నారట.

# అఫ్రిది తన వంకర బుద్ధిని బయటపెట్టాడు




ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండవ సీజన్ జూలై 18న ప్రారంభమైంది. ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సిరీస్‌లో భారత్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జూలై 20న జరగాల్సింది. కానీ ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దృష్టిలో ఉంచుకుని భారత ఆటగాళ్ళు ఈ మ్యాచ్ ఆడటానికి నిరాకరించారు. అంతేకాదు ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని డిసైడ్ అయ్యారు. దీంతో యాజమాన్యం భారత జట్టు ముందు తలవంచాల్సి వచ్చింది. చివరికి మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ రద్దుకు ప్రధాన కారణాల్లో ఒకటి పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది. కొంతకాలం క్రితం అఫ్రిది సోషల్ మీడియాలో భారత్ పై విషం కక్కాడు. ఈ ఛాంపియన్ జట్టులో అఫ్రిది కూడా ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ రద్దైన తర్వాత మరోసారి స్పందించారు అఫ్రిది. భారత్, పాకిస్తాన్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ గురించి షాహిద్ విషం కక్కాడు. ఈ మ్యాచ్ రద్దుతో భారత జట్టులోని చాలా మంది ఆటగాళ్లు కూడా నిరాశ చెందారని, జట్టులోని ఒక ఆటగాడి కారణంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారంటూ ఆరోపణలు చేశారు. విలేకరుల సమావేశంలో భారత జట్టు కూడా ఈ మ్యాచ్ ఆడలేకపోవడం పట్ల నిరాశ చెందిందని.. దీనికి భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కారణమంటూ అఫ్రిది వ్యాఖ్యలు చేశారు. ఈ లీగ్‌లో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో తాను పాల్గొనబోనని శిఖర్ జూలై 11న బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. షాహిద్ అఫ్రిది ధావన్‌ను కుళ్ళిన గుడ్డు అంటూ పిలిచాడు. అతను టీం ఇండియా ఆటగాళ్లను చెడగొట్టాడని కూడా అఫ్రిది ఆరోపించాడు. "క్రీడలు దేశాలను దగ్గర చేస్తాయి. మీరు క్రీడలలోకి రాజకీయాలను తీసుకువస్తే, మీరు ఎలా ముందుకు వెళతారు" అంటూ ప్రశ్నించారు. సంభాషణ లేకుండా ఏదీ సరైనది కాదని, విషయాలను సరిదిద్దడానికి ఇటువంటి మ్యాచ్‌లు నిర్వహిస్తాయని అన్నారు. కానీ ప్రతి అంశాన్ని పాడు చేసే విధంగా మాట్లాడకూడదు. ఇంతటితో అఫ్రిది ఊరుకోలేదు.. అగ్నికి ఆజ్యం పోస్తూ ధావన్ తన దేశానికి ఇబ్బంది కలిగించే వ్యక్తి అంటూ సంచలన ఆరోపణలు చేశాడు. భారత జట్టు ఆడాల్సిన అవసరం లేకపోతే వారు ఇక్కడికి ఎందుకు వచ్చారు. వారు ఇంట్లోనే ఉండి ఉండాలి కదా అంటూ ప్రశ్నించారు. చివరగా అఫ్రిది మాట్లాడుతూ.. దాదాపు అందరు భారత ఆటగాళ్లు మ్యాచ్ కు ముందు శిక్షణ పొందారని అన్నారు. కేవలం ఒకే ఒక్క ఆటగాడి కారణంగానే వారు మ్యాచ్ నుంచి వైదొలిగారని నేను భావిస్తున్నాను. దీనిపై భారత జట్టు కూడా చాలా కోపంగా ఉంది. వారందరూ ఇక్కడ ఆడటానికి వచ్చారు. మీరు దేశానికి మంచి రాయబారిగా ఉండాలని.. ఇబ్బందికి కారణం కాకూడదని నేను మీకు చెప్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు అఫ్రిది.

# సొంతగడ్డపై అదరగొట్టిన బంగ్లాదేశ్

- 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించిన బంగ్లాదేశ్



సొంతగడ్డపై బంగ్లాదేశ్ అదరగొట్టింది. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్ నెగ్గిన బంగ్లా తాజాగా పాకిస్థాన్‌తో సిరీస్‌ను కూడా ఘనంగా ఆరంభించింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. దీంతో బంగ్లాదేశ్ సిరీస్‌లో లీడ్‌లోకి దుసుకెళ్లగా, పాకిస్థాన్ ఖాతాలో అత్యంత చెత్త రికార్డు చేరింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. బంగ్లా బౌలర్ల దెబ్బకు పాక్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ ఫకర్ జమాన్ (44 పరుగులు) టాప్ స్కోరర్. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌లో ముగ్గురు బ్యాటర్లే రెండంకెల స్కోర్ సాధించారు. మిగతా ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే పాక్ చెత్త రికార్డు నమోదు చేసింది. టీ20 చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్ చేతిలో ఆలౌట్ అయ్యింది.గతంలో పాకిస్థాన్- బంగ్లాదేశ్ ఈ మ్యాచ్ కాకుండా 22సార్లు టీ20 ఫార్మాట్‌లో తలపడ్డాయి. ఇందులో అత్యధికంగా పాక్ 19సార్లు నెగ్గగా, బంగ్లాదేశ్ 3 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కానీ గతంలో పాక్‌ను బంగ్లాదేశ్ ఎప్పుడు కూడా ఆలౌట్ చేయలేదు. పాక్ జట్టులోని పదికి పది వికెట్లు నేలకూల్చడం బంగ్లాదేశ్‌కు ఇదే తొలిసారి కావడం విశేషం.మ్యాచ్ విషయానికొస్తే, ఛేదనలో బంగ్లాకు కూడా పాక్ గట్టి షాక్ ఇచ్చింది. 7 పరుగులకే రెండు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్‌పై ఆసక్తి పెంచింది. బౌలర్ సల్మాన్ మిర్జా తంజీద్ హసన్ తమిమ్ (1), లిట్టన్ దాస్ (1)ను పెవిలియన్ పంపి పాక్‌కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, పర్వేజ్ హెసన్ (56 పరుగులు), తౌహిత్ హ్రిదయ్ (36) బంగ్లాను ఆదుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించి మ్యాచ్‌ను తమవైపునకు తిప్పుకున్నారు. 12.3 ఓవర్ వద్ద హ్రిదయ్ ఔటైనా, జెకర్ అలీ (15)తో కలిసి పర్వేజ్ మ్యాచ్ పూర్తి చేశాడు. 110 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 15.3 ఓవర్లలోనే అందుకుంది. హాఫ్ సెంచరీతో అదరగొట్టి, నాటౌట్‌గా నిలిచిన పర్వేజ్ హెసన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తాజా విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో బంగ్లా 1-0తో లీడ్‌లోకి దూసుకెళ్లింది. ఇరుజట్లు మధ్య రెండో టీ20 మ్యాచ్ మంగళవారం (జూలై 22)ఢాకా వేదికగా జరగనుంది.

# టీమిండియాకి మరో ఫ్రంట్ లైన్ బౌలర్ అవసరం

- భారత వెటరన్ క్రికెటర్ రహానే వ్యాఖ్య



ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో భారత్ ప్రస్తుతం వెనుకంజలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. అయితే ఈనెల 23 నుంచి మాంచెస్టర్ లో జరిగే నాలుగో టెస్టులో విజయం సాధించాలంటే టీమిండియాలో కచ్చితంగా ఒక బిగ్ మార్పు జరగాల్సిందేనని వెటరన్ భారత క్రికెటర్ అజింక్య రహానే వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నాడు. మూడో టెస్టులో ఎనిమిదో నెంబర్ వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లను పెట్టుకుని 193 పరుగుల టార్గెట్ ను ఛేదించలేక టీమిండియా చతికిలపడింది. ముఖ్యంగా ముగ్గురు ఆల్ రౌండర్లతో ఆడటంతో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ అంతగా సత్తా చాట లేక పోయింది. అందుచేత బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసినట్లయితే బాగుంటుందని పేర్కొన్నాడు. భారత ప్లేయింగ్ లెవన్ లో కీలక మార్పు చేయాలని రహానే సూచించాడు. ముఖ్యంగా ఫ్రంట్ లైన్ బౌలర్ ను మరొకరిని ఆడించాలని పేర్కొన్నాడు. బ్యాటింగ్ లో విఫలమవుతున్న నితీశ్ రెడ్డి స్థానంలో ఏస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను ఆడించాలని సూచించాడు. ఇంగ్లాండ్ లో 20 వికెట్లను త్వరగా తీయగలిగితేనే విజయం సాధించే అవకాశముందని, మూడో టెస్టులో కేవలం ముగ్గురు మాత్రమే ఫ్రంట్లైన్ బౌలర్లు జస్ ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ లతో మాత్రమే ఆడింది. నితీశ్ తోపాటు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లను ఆడించింది. అయితే వీరు ముగ్గురు బ్యాటింగ్ ఆల్ రౌండర్లే కావడం విశేషం.భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్ కు ఆల్ రౌండర్లపై మక్కువ ఎక్కువ. అందుకే జట్టులో ముగ్గురు ఆల్ రౌండర్లు ఉన్నారని తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురిలో నితీశ్ బౌలింగ్ లో ఫర్వాలేదనిపిస్తుండగా, బ్యాటింగ్ లో తేలిపోయాడు. అటు జడేజా బ్యాటింగ్ లో ఆకట్టుకుంటున్నప్పటికీ, బౌలింగ్ లో అంతగా రాణించడం లేదు. ఇక సుందర్.. మాత్రం రెండు విభాగాల్లో ఉనికి చాటుకున్నాడు. దీంతో నాలుగో టెస్టులో టీమిండియా కూర్పుపై సందిగ్ధత ఏర్పడింది. ఈ క్రమంలో పలువురు మాజీలు పలు రకాలుగా సలహాలు ఇస్తున్నారు. ముఖ్యంగా రిషభ్ పంత్ రనౌట్ విషయం ఈ విషయాన్ని నిరూపిస్తుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో టెస్టులో గెలిచి, సిరీస్ నెగ్గాలని ఇంగ్లాండ్ సమరోత్సాహంతో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ లో ఇరుజట్లు తప్పనిసరిగా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. స్పిన్నర్ షోయబ్ బషీర్ గాయపడటంతో అతని స్తానంలో మరో ఆటగాడిని ఇంగ్లాండ్ ఆడించబోతోంది. ఇక భారత్ కూడా మరో ఎగస్ట్రాబౌలర్ తో ఆడే అవకాశముంది. అలాగే వరుసగా విఫలం అవుతున్న కరుణ్ నాయర్ పై కూడా వేటు పడవచ్చు.

# రిషబ్ పంత్ అంటే ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం

ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య సిరీస్‌లో నాలుగో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. గత మ్యాచ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ వేలికి గాయం కావడంతో అతను వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్‌లో రిషబ్ పంత్ ఆటపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. అయితే టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ జట్టు ఈ ముగ్గురితో కాదు.. మరో భారత ఆటగాడికి భయపడుతుందని అన్నారు. స్టార్ స్పోర్ట్స్‌తో సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "పరిస్థితి ఎలా ఉన్నా రిషబ్ పంత్ తన శైలితో ఆడతాడు. అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వాలి. ఐదో స్థానంలో రిషబ్ పంత్ ప్రస్తుతం అతిపెద్ద ఆటగాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం కలిగించే ఆటగాడు. మరోవైపు బ్యాటర్లు మంచి ప్రదర్శన చేయాలి. యశస్వి జైస్వాల్ తన ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో ఎలా ఔటయ్యాడో ఆలోచించాలి" అని సంజయ్ మంజ్రేకర్ అన్నారు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "శుభ్‌మన్ గిల్ పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. లార్డ్స్‌లో గిల్ విఫలమైనప్పటికీ టీమిండియా బ్యాటింగ్ బాగానే ఉంది. టీమిండియా బ్యాటింగ్ పూర్తిగా శుభ్‌మన్ గిల్‌పై ఆధారపడకపోవడం మంచి విషయం." అని ఆయన అన్నారు.ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి 425 పరుగులు వచ్చాయి. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషబ్ పంత్ 74 పరుగులు చేశాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ త్వరగా ఔటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు రిషబ్ పంత్ వేలికి గాయం అయింది. రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ వికెట్ కీలకమని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా పేర్కొన్నాడు. రిషబ్ పంత్‌కు మ్యాచ్ గమనాన్ని ఎప్పుడైనా మార్చగల సామర్థ్యం ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి అద్భుతమైన సెంచరీ వచ్చింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు రిషబ్ పంత్ పూర్తిగా ఫిట్‌గా ఉండాలని టీమిండియా, అభిమానులు కోరుకుంటున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో రిషబ్ పంత్ ఆడటం చాలా అవసరం, ఎందుకంటే నాలుగో టెస్ట్ మ్యాచ్‌ను గెలిచి టీమిండియా సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది.

# వీరమల్లు కోసం చాలా కష్టపడ్డాం

## మూవీని ప్రమోట్చేయడంనాకు తెలియదు -ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా ఎఎం రత్నం పేరు సిఫారసు
## మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.

## పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.

## పెద్ద హీరోలతో నటించడం వేస్ట్! : నిత్యామీనన్



దక్షిణాది చిత్రసీమలో ట్యాలెంటెడ్ హీరోయిన్లలో నిత్యామీనన్ ఒకరు. చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె... స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. 'అలా మొదలైంది' సినిమాతో తెలుగులోని ఎంట్రీ ఇచ్చింది. మలయాళం, తెలుగు, తమిళ్, కన్నడ చిత్రాలలో నటించిన నిత్య... బాలీవుడ్ లో సైతం మెరిసింది. 'భీమ్లా నాయక్' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో నటించలేదు.తాజాగా బడా హీరోలపై ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. పెద్ద హీరోల సినిమాల్లో నటించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని నిత్య చెప్పింది. చిన్న హీరోల సినిమాల్లో నటిస్తేనే హీరోయిన్లకు మంచి పేరు వస్తుందని, కిక్ ఉంటుందని తెలిపింది. తన పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే ఆ చిత్రంలో నటిస్తానని చెప్పింది. అందుకే సినిమాలకు లాంగ్ బ్రేక్ తీసుకున్నానని తెలిపింది.

## ఆలియా ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా!



కొత్త కుర్రాడు అహాన్ పాండే -కొత్తమ్మాయి అనీత్ పద్దా జంటగా నటించిన %-%సైయ్యారా%-% ఈ ఏడాది బెస్ట్ ఓపెనర్ గా రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించారు. ఈ అద్భుత ప్రేమకథా చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించారు. ఆషిఖీ 2, ఏక్ విలన్ తర్వాత మోహిత్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంగా ఇది నిలిచింది. సయ్యారాపై ఇంతకుముందు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో నటించిన డెబ్యూ నటులను, మోహిత్ సూరిని ఆయన ప్రశంసించారు. ఈ సినిమా చూసిన తర్వాత అగ్ర కథానాయిక అలియా భట్ తన ఇన్‌స్టాలో ఒక నోట్ రాసింది. అహాన్ - అనీత్ నటనపై అలియా ప్రశంసల వర్షం కురిపించింది. నేను చివరిసారిగా ఇద్దరు నటులను ఇంత విస్మయంతో ఎప్పుడు చూశానో గుర్తులేదు. నా కళ్ళలో నక్షత్రాలతో.. మీ కళ్ళలోని నక్షత్రాలను చూస్తున్నాను. మీరిద్దరూ ఇంత గొప్ప వ్యక్తిత్వంతో.. ఇంత నిజాయితీతో ప్రకాశిస్తున్నారు.. నేను మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ చూడగలను. నిజాయితీగా చెప్పాలంటే.. నేను మళ్లీ ఈ సినిమా చూస్తాను!" అంటూ ఆలియా వ్యాఖ్యానించింది. ఈ సినిమాను తెరకెక్కించిన మోహిత్ సూరి పైనా ఆలియా ప్రశంసలు కురిపించింది. ఎంతటి గొప్ప అనుభూతి..ఎంతటి అద్భుత సంగీతం! సినిమాలు మాత్రమే మీకు ఇలాంటి అనుభూతినిస్తాయి. సైయారా హృదయంతో, ఆత్మతో నిండి ఉంది. మీతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అందమైన సృష్టికి అభినందనలు. ఇది కేవలం సినిమా కాదు.. అంటూ ప్రశంసల వర్షం కురిపించింది ఆలియా.

## మరో తెలుగు మూవీలో ఉపేంద్ర!



ప్రముఖ కన్నడ నటుడు ఉపేంద్ర పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న తెలుగు సినిమాలో నటించేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఆయన దర్శకత్వం వహించిన అనువాద చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఉపేంద్ర, ఆ తర్వాత నేరుగా పలు తెలుగు సినిమాల్లో నటించి ఇక్కడి ప్రేక్షకుల అభిమానాన్ని పొందుతున్నాడు. కన్యాదానం, ఒకే మాటతో మొదలై సన్నాఫ్ సత్యమూర్తి, గని వంటి చిత్రాల్లో ఉపేంద్ర నటించారు.ప్రస్తుతం రామ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఆంధ్ర కింగ్' సినిమాలో ఉపేంద్ర ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో పాటు ఆయన మరో తెలుగు సినిమాకు కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఉపేంద్రను 'పేపర్ బాయ్' ఫేమ్ జయశంకర్ కలిసి కథ వినిపించారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో నిర్మించనున్న ఈ కథకు ఉపేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు వంద కోట్ల రూపాయల వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613